క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్



ఇంటింటి ప్రచారంలో ఈట గణేశ్

నందిగామ: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. మండల కేంద్రమైన నందిగామలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే పథకాలను గ్రామస్తులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఒక్కరికి భక్తిభావం అవసరం

సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దారెడ్డి వెంకట్‌రెడ్డి



పడి పూజలో గురుస్వాములు, నాయకులు

మొయినాబాద్‌రూరల్: ప్రతీ ఒక్కరికి భక్తి భావం ఎంతో అవసరమని, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దారెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నలుగురు అయ్యప్ప మాల మాలధరించి ఇరుముళ్లతో శబరిమల పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డిపల్లిలో అయ్యప్ప మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. కేతిరెడ్డిపల్లి నుంచి శ్రీశైలం, శ్రీనివాస్, ఉపేందర్‌రెడ్డి, మల్లారెడ్డి ఇరుముళ్లు కట్టుకొని శబరిమలకు పాదయాత్రగా బయలు దేరారు. దీంతో గ్రామంలో అయ్యప్ప నామస్మరణం మారుమోగింది.

రక్త దానంతో ప్రాణ దానం

నార్సింగ్ ఏసీపీ లక్ష్మీనారాయణ



కాంతిరెడ్డికి పండ్లను అందిస్తున్న ఏసీపీ

శంకర్‌పల్లి: రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని నార్సింగ్ ఏసీపీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మోకిల పోలీసుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడొచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోకిల సీఐ నరేశ్, ఎస్ఐలు కృష్ణ, కోటేశ్వర్ రావు, మోకిల సర్పంచ్ సుమిత్ర, ఉప సర్పంచ్ రాజు, గోపులారం సర్పంచ్ పొడువు శ్రీనివాస్, కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యం, మోహన్‌రెడ్డి, కాంతి రెడ్డి, మన్నె వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి



అక్కమ్మ చెరువులో చేప పిల్లలను వదులుతున్న మత్స్యకారులు

నందిగామ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు సంఘం నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని నర్సప్పగూడలోని అక్కమ్మ చెరువులో మత్స్యకారులు మంగళవారం చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలోనే అతిపెద్ద చెరువు అక్కమ్మ చెరువు అనిఅన్నారు. ఈ క్రమంలో ప్రతి ఏడాది మాదిరిగానే చేప పిల్లలను వదిలినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, రాజేందర్, రవీందర్, నర్సింహా, చందన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం

కడ్తాల్: సీఎం కేసీఆర్ పాలనకు ఆకర్షితులై అన్నివర్గాల ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గఢ్డమీదితండాకు చెందిన రమేశ్, కల్యాన్, లక్ష్మన్, కుమార్, రాజు, మల్లేశ్, కల్యాణ్, సుకుమార్, రాజు, రఘు, శ్రీను బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. జెడ్పీటీసీ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ తులసీరాం, ఉప సర్పంచ్ రమణ, నాయకులు నర్సింహా, భిక్షపతి, పంతు, రమేశ్, రవి,రాజు, లక్ష్మన్, శ్రీను, రమేశ్, కల్యాన్, లక్ష్మన్‌కుమార్ ఉన్నారు.

మళ్లీ ఆశీర్వదించండి!

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- రావులపల్లి, ముడిమ్యాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం మొదలు



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. కుమ్మెర బస్‌స్టేజీ వద్ద బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రావులపల్లి, ముడిమ్యాల గ్రామాల్లో తన ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా రావుపల్లి గ్రామంలో సర్పంచ్ కేసారం శ్రీనివాస్‌తో కలిసి హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం రావుపల్లి, ముడిమ్యాల గ్రామాల్లో ప్రజలతో మాట్లాడారు. తనకు మరోసారి అవకాశం కల్పించి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. వృద్ధులను కలిసి పింఛన్లు వస్తున్నాయా? లేదా? అని వివరాలు అడిగి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. మళ్లీ సీఎంగా కేసీఆర్‌ను గెలిపిస్తే పింఛన్లను మరింత పెంచుతామన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని తమ అధికారంలో గ్రామాలకు ఇచ్చిన అభివృద్ధి పథకాలను, మంజూరైన నిధులను వివరించారు. మరోసారి ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని బీఆర్‌ఎస్ కేసీఆర్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రతిపక్షపార్టీలు చెప్పే మాయ మాటలు నమ్మొద్దన్నారు. ముడిమ్యాల గ్రామంలో సర్పంచ్ శేరి స్వర్ణలతదర్శన్ ఆధ్వర్యంలో ప్రజలు ఘన స్వాగతం పలికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు ప్రభాకర్, రమణారెడ్డి, ఎం. క్రిష్టారెడ్డి, సర్పంచులు, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, వెంకటేశంగుప్తా, మల్లారెడ్డి, నాగార్జున్‌రెడ్డి, రామగౌడ్, శేఖర్‌రెడ్డి, కేసారం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాలె యాదయ్య

బీఆర్‌ఎస్‌లో చేరికలు..

బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమపథకాలకు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆకర్శితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం దేవునిఎర్రవల్లి, అంతారం, రామన్నగూడ, ధర్మసాగర్ గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా ప్రజలకోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసి చూపిస్తోందన్నారు. దేవునిఎర్రవల్లి గ్రామంలో సర్పంచ్ సామ మానిక్యరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు రాములు, మాసన్నగారి మానిక్యరెడ్డిల ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో చేరారు. అంతారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు అంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. రామన్నగూడ, ధర్మసాగర్‌కు చెందిన యువకులు కాలె యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

ఆరోగ్య మహిళను సద్వినియోగం చేసుకోండి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి



మాట్లాడుతున్న డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్‌రూరల్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మహిళ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ జయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళతో మాట్లాడి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, రికార్డుల నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. అనంతరం డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ప్రతీ మహిళ ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించొదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమ, సహనంతో వైద్య సేవలను అందించాలని డాక్టర్ జయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్రవంతి, సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, సూపర్ వైజర్లు శ్రీరమ, చంద్రకళ, ఫార్మాసిస్టు ఉదయ్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రాజు పాల్గొన్నారు.

అంజయ్యయాదవ్‌ను గెలిపిద్దాం



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మణ్‌నాయక్

- బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్

షాద్‌నగర్‌రూరల్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మణ్‌నాయక్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. పార్టీలో చేరిన వారిలో సంతోష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, శంకర్, రాములు, సోమ్లా, బాల్యా, రాజు, రవి, చందర్, కిషన్, సద్దాం, నవాబ్, వెంకటేష్, రమేష్, బ్రహ్మాచారి, నర్సింలు, హరి, తదితరులు ఉన్నారు.

హ్యాట్రిక్ విజయమే లక్ష్యం

- జెడ్పీటీసీ సభ్యుడు కాలె శ్రీకాంత్



మాట్లాడుతున్న కాలె శ్రీకాంత్

మొయినాబాద్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, చేవెళ్లలో ఎమ్మెల్యే కాలె యాదయ్య హ్యాట్రిక్ విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని జెడ్పీటీసీ సభ్యుడు కాలె శ్రీకాంత్ అన్నారు. సురంగల్, శ్రీరాంనగర్, వెంకటాపూర్ గ్రామాల్లో మంగళవారం పర్యటించి పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మేనిఫెస్టోను సైతం ప్రజలకు వివరించి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశాల్లో ఏఎంసీ వైస్ చైర్మన్ రవుఫ్, మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మగౌడ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ శ్రీహరి, మాజీ ఉపసర్పంచ్‌లు గడ్డం అంజిరెడ్డి, జైపాల్‌రెడ్డి, ఈగ రవీందర్‌రెడ్డి, భాస్కరాచారి, బాల్‌రాజ్, యాదగిరి యాదవ్, భాస్కర్, యాదగిరి చారి, జైపాల్‌రెడ్డి, సద్దాం, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

మొయినాబాద్‌రూరల్: బతుకమ్మ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని కేర్ ఆస్పత్రి అంకాలజిస్టు సీనియర్ డాక్టర్ గీతనాగశ్రీ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ సమీపంలోని విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ సాయిబాబా రెడ్డి, డీన్ డాక్టర్ ఏ.పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.పద్మజ, శ్రీలత, సృజన, వెంకటాచలం, విద్యార్థినులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభంజనం మొదలైంది

- ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్



సర్దార్‌నగర్, బోడంపహాడ్ నాయకులు, కార్యకర్తలతో పామెన భీంభరత్

షాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం మొదలైందని, పార్టీ శ్రేణులు, నాయకులు సైనికుల్లా పని చేయాలని చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ పిలుపునిచ్చారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్, బోడంపహాడ్ గ్రామాల ప్రజలు ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పామెన భీంభరత్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షను గౌరవించి సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు అశ్విని, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి క్రీడల్లో పతకాలు కైవసం



బహుమతులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మొయినాబాద్‌రూరల్: 9వ జోనల్ స్థాయి క్రీడల్లో సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల విద్యార్థినులు పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. ఈ నెల 13 నుంచి 16 వరకు జరిగిన జోనల్ స్థాయి క్రీడల్లో అండర్ 14 అథెలెటిక్స్‌లో ఎస్.వైష్ణవి బంగారు పతకం, లాంగ్ జంప్‌లో కాంస్య, హైజంప్‌లో బంగారు పతకంతో పాటు చాంపియన్ షిప్ సాధించిందన్నారు. క్యారమ్స్‌లో వైష్ణవి, అక్షయలకు వెండి, అండర్ 17 అథ్లెటిక్స్‌లో లాంగ్ జంప్‌లో మహేశ్వరి వెండి, 400 మీటర్లలో శృతి వెండి, చెస్‌లో సంధ్య బంగారు పతకం, హ్యాండ్ బాల్‌లో అనూశ, రిషిత, అక్షయ, స్నేహిత, నందిని, ప్రియరంజని, అర్చన వెండిపతకాలు సాధించారన్నారు. అండర్ 19 అథ్లెటిక్స్‌లో హై జంప్ సాయిశ్రీ కాంస్య పతకం, 1500 మీటర్లో ప్రియాంక కాంస్యం సాధించారన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి నవీన్‌నికోలాస్, పశ్చిమ ప్రాంతీయ సమన్వయ అధికారి శారదావెంకటేశ్, ప్రిన్సిపాల్ రమాదేవి విజేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా స్వామివారి కల్యాణం

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉ. 5గంటలకు సుప్రభాత సేవ, మహాభిషేకం, 7గంటలకు నైవేద్యం, మంగళ హారతి ఇచ్చారు. అనంతరం భక్తులకు అర్చకులు దర్శనం కల్పించారు. 11 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. కల్యాణోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం స్వామి వారిని హనుమంత వాహనంపై ఆలయ మడ వీధుల్లో ఊరేగించారు. కాలనీ పెద్దలు, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

జనసేనతోనే అన్ని వర్గాలకు న్యాయం

- నియోజకవర్గ ఇన్‌చార్జి రాజు నాయక్



పార్టీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాజు నాయక్

కేశంపేట: జనసేన అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని నియోజకవర్గ ఇన్‌చార్జి రాజు నాయక్ అన్నారు. మండల పరిధిలోని ఇప్పలపల్లిలో వివిధ పార్టీల నుంచి బుధవారం జనసేన పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయపార్టీలు సబ్బండవర్గాలకు న్యాయం చేయలేకపోతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ అష్రాఫ్, దాసరి శ్రీశైలం, కొత్రశంకర్, పవన్, అమర్, రమేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, కార్తీక్, శేఖర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

- రాష్ట్ర మహిళా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు శోభావెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న శోభావెంకట్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్‌కు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని రాష్ట్ర మహిళా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు శోభావెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి సమీపంలోని పావని రిసార్ట్‌లో మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దారెడ్డి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని, సీఎం కేసీఆర్ తొమ్మిది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధే మళ్లీ పార్టీని గెలిపిస్తుందని వారు తెలిపారు. రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ గడపగడపకు తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీకాంత్, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జీవంతు, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మగౌడ్, జిల్లా మత్స్యకార సంఘం చైర్మన్ వెంకటాపూర్ బాలరాజ్, వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు వెంకటాపూర్ మనోజ్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాహుఫ్, మాజీ చైర్మన్‌లు దారెడ్డి వెంకట్‌రెడ్డి, డప్పు రాజు, శ్రీహరియాదవ్, చింతకింది ప్రవీణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, శ్రీరామ్‌నగర్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పురివిప్పి నాట్యం చేస్తున్న మయూరం

‘నాట్య’ మయూరం

కొందుర్గు: కొందుర్గు మండలంలోని ముట్పూర్ వ్యవసాయ పొలాల్లో మంగళవారం ఉదయం మయూరం తన పించం విప్పి వయ్యారంగా నాట్యం చేసింది. ఈ సుందర దృశ్యం చూపరులను కనువిందు చేసింది.

నవరాత్రి ఉత్సవాలు



షాద్‌నగర్: అన్నపూర్ణదేవి రూపంలో అమ్మవారు

చేవెళ్ల: నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేవెళ్ల శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మూడో రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు, రాత్రి ఆలయంలో పల్లకి సేవ ఊరేగింపు, అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజారులు శ్రీకాంత్, శ్రీపాదు, వామాచార్యులు, వాసుదేవాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చేవెళ్ల మండలంలో ఏర్పాటు చేసిన పలు మండపాల వద్ద ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

షాబాద్‌లో..

షాబాద్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రజలు వైభవంగా జరుపుకోవాలని షాబాద్ జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లిలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. హైతాబాద్, కుమ్మరిగూడ, మల్లారెడ్డిగూడ, సర్దార్‌నగర్, మన్‌మర్రి, మద్దూర్ గ్రామాల్లో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేశ్ పంతులు, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, రాందేవ్‌యాదవ్, డి. నర్సింహులు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్: పట్టణంలోని శ్రీ శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో, గాంధీనగర్ కాలనీలో ప్రతిష్టించిన దుర్గాదేవిని అన్నపూర్ణదేవీగా అలకరించారు. కన్యకాపరమేశ్వరీ దేవాలయం, ఫరూఖ్‌నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, ఎలికట్టలోని అంబభవానీ దేవాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.



చేవెళ్ల: మండపం వద్ద బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



షాబాద్: దుర్గామాతకు పూజలు చేస్తున్న జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి



చేవెళ్ల: దామరగిద్ద గ్రామంలో పూజలు